# నేటి ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు పూర్తి



8లో...

నల్లగొండ
వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
ఆదివారం 3, డిసెంబర్ 2023
8 పేజీలు

# కృష్ణా నీటి వివాదానికి తెర



2 లో..

**నాగార్జునసాగర్, ప్రభాతవార్త:** నాగార్జునసాగర్ కుడి కాలువ నుండి ఎటువంటి అనుమతి లేకుండా నవంబర్ 29 బుధవారం నుండి విడుదల చేస్తున్న నీటిని శనివారం కెఆర్ఎంబి ఉన్నతాధికారులు ఆదేశాల ప్రకారం రెండు గేట్లను శనివారం అర్ధరాత్రి వరకు మూసివేయనున్నట్లు డ్యామ్ అధికారులకు తెలిపారు. ఇది ఇలా ఉండగా కేంద్ర బలగాలు శుక్రవారం రాత్రి నాగార్జునసాగర్ చేరుకున్నారు. సాగర్ డ్యాంపై పూర్తిస్థాయిలో భద్రతా చర్యలు చేపట్టారు. శనివారం ఉదయం నాగార్జునసాగర్ డ్యాం వద్ద ఇరు రాష్ట్రాలకు చెందిన ప్రాజెక్టు అధికారులతో కెఆర్ఎంబి ప్రతినిధులు సమావేశం జరిపి జలశక్తి విభాగం అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.



# ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు




2లో...

- ఉదయం 8 గంటలకు లెక్కింపు ప్రారంభం
- నియోజకవర్గానికి 14 టేబుళ్లు
- తొలి ఫలితం సూర్యాపేట నియోజకవర్గానిదే
- నేడు మద్యం దుకాణాలు బంద్
- 800 మంది సిబ్బందితో బందోబస్తు

ప్రభాతవార్త, సూర్యాపేట: రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి ఓట్ల లెక్కింపు నేడు సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రారంభం కానుంది. ఈ మేరకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిగావించారు. ఉదయం 8 గంటలకు లెక్కింపు ప్రారంభమవుతుంది. సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో కౌంటింగ్ చేపట్టేందుకు ఏర్పాట్లు చేశారు. ఇందుకు సంబంధించి అధికారులకు శిక్షణ కూడా ఇచ్చారు. ఒక్కొక్క నియోజకవర్గానికి 14 టేబుళ్లను ఏర్పాటు చేశారు. కోదాడ, హుజూర్‌నగర్, తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గాలకు సంబంధించి ఓట్ల లెక్కింపు సూర్యాపేట జిల్లా కేంద్రంలోనే జరగనుంది. తొలి ఫలితం సూర్యాపేట నియోజకవర్గానిది వెలువడనుంది.

# నేడే అభ్యర్థుల భవితవ్యం తేలేది



8లో...

**అభ్యర్థులలో, క్యాడర్‌లో తీవ్ర ఉత్కంఠ**

**ఎవరికి వారే గెలుస్తామని ధీమా..!**

**ఆలేరు, భువనగిరి ఓట్ల కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు**

భువనగిరి ప్రభాతవార్త: తెలంగాణ శాసనసభ ఎన్నికల రణరంగంలో ఆలేరు, భువనగిరి నియోజెకవర్గాలలో వివిధ పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థుల మధ్య తీవ్ర ఉత్కంఠంగా ఎన్నికలు జరిగాయి ఈవిఎంలలో నిక్షిప్తమైన ఓటర్ తీర్పు నేడు వెల్లడై అభ్యర్థుల భవితవ్యం తేలనున్నది. ఈ నేపథ్యంలో అభ్యర్థులలో పార్టీల క్యాడర్‌లో తీవ్ర ఉత్కంఠ నెలకొన్నది. ఎవరికి వారే గెలుస్తామని ధీమాను

# మునుగోడు కుర్చీలో కూర్చునేదెవరు?



**నేడు తేలనున్న అభ్యర్థుల తలరాత**

**గెలుపులో కీలకం కానుంది మహిళలే**

మునుగోడు , ప్రభాతవార్త
గెలుపు ఓటములు కాలగమనంలో అంతరించిపోయిన మాటలు...ఎప్పుడో రాలిపోతు మెరిసే మెరుపు గెలుపు అయితే పిడుగుపాటై కుప్పకూలే అనంత శక్తి పుంజం ఓటమి...రెండింటి మధ్యనున్న అవినావసంబంధమే మనిషి పల్లకీగా మార్చుకొని ఊరేగే అధికారపర్వంలో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 3న మొదలై




2 లో..

# ఓట్ల లెక్కింపుకు ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి..)

ఓట్ల లెక్కింపుకు 14 మంది సూపర్‌వైజర్లు, 14 మంది అసిస్టెంట్ సూపర్‌వైజర్లు, 14 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించారు. అంతే కాకుండా కోదాడ, హుజూర్‌నగర్, సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాలకు ఒక్కొక్క జనరల్ అబ్జర్వర్‌లను నియమించారు. నియోజకవర్గానికొక ఆర్‌వో ఉంటారు. ఒక రౌండ్ లెక్కింపు పూర్తి అవగానే ఆర్‌వో, జనరల్ అబ్జర్వర్ 14 టేబుళ్లను ర్యాండమ్‌గా తనిఖీ చేస్తారు. రౌండ్ల వారీగా ఫలితాలను బ్లాక్ బోర్డు, స్క్రీన్‌పై ప్రదర్శిస్తారు. అభ్యర్థితో పాటు 14 టేబుళ్లకు 14 మంది ఏజెంట్లు ఉంటారు. వీరి సమక్షంలో లెక్కింపు కొనసాగుతుంది. నియోజకవర్గానికి రౌండ్‌లు నిర్ణయించారు. హుజూర్‌నగర్ నియోజకవర్గానికి 22 రౌండ్లు, తుంగతుర్తి నియోజకవర్గానికి 24 రౌండ్లు, కోదాడ నియోజకవర్గానికి 22 రౌండ్లు, సూర్యాపేట నియోజకవర్గానికి 20 రౌండ్లలో లెక్కింపు జరగనుంది. 20 నిమిషాలకొకసారి ఒక రౌండ్ పూర్తి అవుతుందని అధికారులు పేర్కొన్నారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కిస్తారు. అనంతరం ఈవిఎంల ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. ఒక్కొక్క రౌండ్‌లో నిర్ణయించిన ప్రకారం ఓట్లను లెక్కిస్తారు. తక్కువ రౌండ్లు సూర్యాపేట నియోజకవర్గంలో ఉండడంతో తొలి ఫలితం అక్కడే ప్రకటించనున్నారు. ఆ తరువాత మిగిలిన నియోజకవర్గాల ఫలితాలు ప్రకటించనున్నారు. ఫలితాలన్నీ రౌండ్ల వారీగా అధికారకంగా ప్రకటిస్తామని అధికారులు తెలిపారు. కౌంటింగ్ సందర్భంగా నేడు జిల్లా వ్యాప్తంగా మద్యం దుకాణాలు బంద్ చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వెంకట్రావ్ ఆదేశించారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు మద్యం దుకాణాలను బంద్ చేయాలని లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకోనున్నారు. గెలిచిన అభ్యర్థులు అదే రోజు ఎక్కడా ర్యాలీలు చేపట్టవద్దని మరుసటి రోజు అనుమతులు తీసుకుని ర్యాలీలు చేపట్టాలని ఎస్పీ రాహుల్ హెగ్డే తెలిపారు. కౌంటింగ్ సజావుగా జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఎస్పీ, కలెక్టర్ కోరారు. కౌంటింగ్ సిబ్బంది జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. కౌంటింగ్ సూపర్‌వైజర్లు, మైక్రో అబ్జర్వర్లకు, కౌంటింగ్ అసిస్టెంట్‌లకు ఎస్‌ఎల్‌ఎంటిలచే శనివారం శిక్షణ ఇచ్చారు. కౌ ంటింగ్ నిఘా నీడలో నిర్వహించేందుకు గట్టి భద్రత ఏర్పాటు చేశారు. పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్‌కు హుజూర్‌నగర్ నియోజకవర్గానికి నాలుగు టేబుళ్లు, కోదాడకు ఐదు టేబుళ్లు, సూర్యాపేటకు ఆరు టేబుళ్లు, తుంగతుర్తి నియోజకవర్గానికి మూడు టేబుళ్లతో మొత్తం 18 టేబుల్స్‌ను ఏర్పాటు చేశారు. కౌంటింగ్ వివరాలను రౌండ్‌ల వారీగా తెలియపర్చనున్నారు. ప్రత్యేక గా ్యలరీలను కూడా ఏర్పాటు చేశారు. ఏది ఏమైనప్పటికీ నేడు అభ్యర్థుల భవితవ్యం తేలనుంది. నేటి సాయంత్రానికి జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల ఎన్నికల ఫలితాలు ప్రకటించనున్నారు. నియోజకవర్గ కౌంటింగ్ కేంద్రాల్లో అబ్జర్వర్‌ల పర్యవేక్షణ ఉంటుందని, కౌంటింగ్ సిబ్బంది సెల్‌ఫోన్‌లకు అనుమతి లేదని కలెక్టర్ వెంకట్రావ్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలో జరిగిన మైక్రో అబ్జర్వర్లు, కౌంటింగ్ సూపర్‌వైజర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కౌంటింగ్‌కు వచ్చే సిబ్బంది ఆర్డర్స్‌తో పాటు ఐడి కార్డును తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. కౌంటింగ్ ప్రక్రియ అన్ని రాజకీయ పార్టీల ఏజెంట్లకు కనిపించేలా చేయాలన్నారు. మైక్రో అబ్జర్వర్లు రౌండ్ల వారీగా డేటాను ఎప్పటికప్పుడు అందజేయాలన్నారు. 144 సెక్షన్ అమలులో ఉంటుంది. జిల్లాలో మోడల్ కోడ్ అమలులో ఉంటుందని ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తును ఎస్పీ రాహుల్ హెగ్డే పరిశీలించారు. మూడంచెల భద్రతను ఏర్పాటు చేశారు. 800 మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. ఆర్మ్డ్ సిబ్బంది, సీసీ టివి కెమెరాల పహారాలో కౌంటింగ్ కేంద్రాలు ఉన్నాయి. అభ్యర్థులు గెలిచిన తరువాత బాణాసంచా, డీజెలకు అనుమతి లేదని, ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించవద్దన్నారు. 12 సెక్షన్‌ల పారామిలిటరీ సిబ్బంది, రెండు కంపెనీల సిఎపిఎఫ్ సిబ్బంది, రెండు టిఎస్‌ఎస్‌పి, 50 మంది స్టేట్ ఆర్మ్‌డ్ సిబ్బందితో పాటు ఒక అడిషనల్ ఎస్పీ, నలుగురు డిఎస్పీలు, 14 మంది సిఐలు, 40 మంది ఎస్‌ఐలు, ఎఎస్‌ఐ, హెడ్‌కానిస్టేబుల్, పోలీస్ కానిస్టేబుళ్లు, హోంగార్డులు కూడా విధుల్లో ఉంటారని ఎస్పీ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్టంగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిఘా ఉంచామన్నారు.






# కృష్ణ నీటి వివాదానికి తెర





(మొదటి పేజీ తరువాయి..)

సాయంత్రం 6 గంటలకు కుడికాల్వను ఒకగేటు మూసివేశారు. అర్ధరాత్రి వరకు మరొక గేటును మూసివేయనున్నట్లు అధికారులు తెలిపారు. దీంతో గత మూడు రోజుల నుండి కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడింది.

**తెలంగాణ పోలీసులపై కేసు నమోదు...**

విజయపురి సౌత్ పిఎస్‌లో తెలంగాణ ఎస్‌పిఎఫ్‌పోలీసులపై రెండు కేసులు నమోదు. నాగార్జునసాగర్ ప్రాజెక్టుకై యుద్ధ వాతావరణం కంటిన్యూ అవుతోంది. నిన్న ఏపి పోలీసులపై తెలంగాణ పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే ఇవాళ తెలంగాణ పోలీసులపై ఏపి పోలీసులు కేసు నమోదు చేశారు. ఫల్నాడు విజయపురి పిఎస్‌లో ఏపి ఇరిగేషన్ అధికారులు ఫిర్యాదు చేశారు. సాగర్ డ్యామ్‌పై తమ విధులను అడ్డుకున్నారని ఏఎస్ఐ సోమల నాయక్ ఫిర్యాదు చేశారు. మేరకు సెక్షన్ 447,341, రెడ్ విత్ 34 సెక్షన్‌ల ఇరిగేషన్ అధికారుల ఫిర్యాదు మేరకు సెక్షన్ 407, 341,రెడ్ విత్ 34 ఐపిసి సెక్షన్‌ల కింద కేసు నమోదు ఏపి పోలీసులు కేసు నమోదు చేశారు.

**కేంద్ర బలగాలతో సాగర్ డ్యాం పహారా**

నాగార్జునసాగర్ డ్యాం తెలంగాణ ఆంధ్ర రెండు వైపులా సిఆర్‌పిఎఫ్ బలగాలు పహారా కాస్తున్నాయి. గతమూడు రోజుల నుండి పహారాకాస్తున్న పోలీస్ బలగాలు వేణుదిరిగాయి. సాగర్ డ్యాంపై ఎవరికి అనుమతులు ఇవ్వడం లేదు. కేవలం డ్యామ్ అధికారులు మాత్రమే విధులను నిర్వహిస్తున్నారు. ఆరో తేదికి వాయిదా పడిన జలశక్తి సమావేశం కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి దేవ శ్రీముఖర్జీ నేతృత్వంలో కృష్ణా జల వివాదంపై చర్చించుటకు ఈనెల ఆరో తేదిన నిర్ణయించినట్లు వారు తెలిపారు.

## దేవరకొండను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా: బాలు నాయక్

**చింతపల్లి ప్రభాతవార్త:**

దేవరకొండను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని దేవరకొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నేనావత్ బాలు నాయక్ అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిధిగా బాలు నాయక్ హాజరై, మాట్లాడుతూ.. కాంగ్రెస్ విజయమే లక్ష్యంగా తమ వ్యాపారాలను, ఉద్యోగాలను, కుటుంబాన్ని సైతం పక్కనపెట్టి అహర్నిశలు కష్టపడిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వెన్నంటి నడిచిన యువకులు, శ్రేయోభిలాషులందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తమ పవిత్రమైన ఓటుతో దేవరకొండ కాంగ్రెస్ పార్టీ విజయానికి సహకరించిన ప్రతి సోదర, సోదరీమణులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, ప్రగతి, సంక్షేమం కోసం జరిగిన శాసనసభ ఎన్నికల అంకం చివరివరకు తమ అమూల్యమైన సేవలను అందించిన ఎన్నికల నిర్వహన సిబ్బందికి, పోలీసు సిబ్బందికి, మీడియా సోదర



సోదరీమనులకు మన:పూర్వక ధన్యవాదములు తెలిపారు. తన చివరి శ్వాస వరకు ప్రజలతోనే ఉంటానని, ప్రజలలో ఒకరిగా ఉంటూ దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానన్నారు. అనంతరం గ్రామంలోని పలు శుభాకార్య వేడుకలకు హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా అధికార ప్రతినిధి, చింతపల్లి సర్పంచ్ ముచర్ల యాదగిరి, పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు గోవిందు రవి, ఎంపీటీసీ నల్లవెల్లి సదానందం, మైనార్టీ నాయకులు రియాజ్, నెల్వాలపల్లి ఉపసర్పంచ్ శారదా వినోద్ గౌడ్, విజయ్ కుమార్, కాసారపు శ్రీను, సిద్ధిక్, గూడెల్లి వెంకటయ్య, గోవింద్ యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు కుర్చీలో కూర్చునేదెవరు?

(మొదటి పేజీ తరువాయి..)

నవంబర్ 30న ముగిసింది. ఈ ఎన్నిక కత్తి మీద సాములా మారిందని చెప్పుకోవచ్చు. ఇందులో భాగంగానే నల్లగొండ జిల్లా మును గోడు నియోజకవర్గంలో బిఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అభివృద్ధి సంక్షేమ పథకాలే ప్రజలకు శ్రీరామరక్ష అని అది కెసిఆర్ తోనే సాధ్యమవుతుందని హ్యాట్రిక్ విజయం దిశగా రాత్రి పగలు తమ అనుచర వర్గాలతో ప్రజాక్షేత్రంలోకి వెళ్లాడు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటి రెడ్డి రాజగోపాల్‌రెడ్డి మార్పు రావాలి కాం గ్రెస్ కావాలి అనే నినాదంతో 6 గ్యారంటీల పథకాలతో రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబ పాలనే అంతమే ధ్యేయం గా తమ సైన్యంతో అధికార పార్టీపై యుద్ధం చేశారు. బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి ఒక్క అవకాశం ఇవ్వండి మునుగోడు గోడును మారుస్తా కేంద్రం నుండి నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తానని హామీలతో హోరాహోరీగా త్రిముఖఅస్త్రాలతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గంలోని మొత్తం ఓటర్లు 2,52,647 మంది ఉండగా ప్రస్తుత ఎన్నికల్లో 91.89 శాతం ఓటర్లు ఓటువేసి అభ్యర్థుల తలరాత నేడే తేలనుంది. ఈ ఎన్నికల్లో మహిళ శక్తి కీలకం కానుంది. అభ్యర్థుల భవితవ్యం మహిళ ఓటర్ల చేతిలోనే ఉంది. గెలుపును నిర్దేశించేది వీరే. ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళలు నేటి సమాజంలో పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో పోటీ పడుతున్నారు. పలురంగాల్లో మహిళలే అధిక్యం చూపుతున్నారు. అట్లాంటి మహిళలు రాజకీయాలను శాసించే సత్తా ఉన్నప్పటికీ దూరంగా ఉంచుతున్నారు. అన్ని పార్టీలు మహిళల ఓట్లతోనే గట్టెక్కాలనే ప్రయత్నం చేశారు. హ్యాట్రిక్ విజయం నాదే అంటున్న బిఆర్‌ఎస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ధోరణిలో ఉన్నారు. ప్రజలు నన్ను ఆదరించి మెజార్టీతో అసెంబ్లీకి పంపుతున్నారని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆశాభావంలో ఉన్నారు. కమలం రెమ్మల్లో కలరా వచ్చి కనుమరుగైందని బిజెపి పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యే అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డిపై కన్నెర్ర చేస్తున్నారు. ఏదేమైనా మునుగోడు కుర్చీలో కూర్చునేదెవరు అనేది నేడు స్పష్టత రానుంది.

# నేడే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు

## దేవరకొండలో ఎవరు విన్నర్....

**దేవరకొండ, 2డిసెంబర్, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు నేడు తేలనున్నాయి. ఎన్నికల కౌటింగ్ ఉదయం 8గంటలకు ప్రారంభం కానుంది, దేవరకొండలో ఎవరు విన్నర్ అనే విషయం తేలనుంది. ఎస్టీ నియోజకవర్గం కావడంతో బిఆర్‌ఎస్ అభ్యర్థి రమావత్ రవీంద్రకుమార్ , కాంగ్రెస్ అభ్యర్థి నేనావత్ బాలు నాయక్, బిజెపి అభ్యర్థి కేతావత్ లాలునాయక్, బిఎస్పీ అభ్యర్థి వెంకటేష్ చౌహాన్, ఇతర పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు బరిలో నిలిచి నియోజకవర్గంలో భారీగా ప్రచారాలు నిర్వహించారు. నియోజకవర్గంలో ప్రజాధరణ బలంగా ఉన్న పార్టీలు గెలుస్తామని కాంగ్రెస్, మేమే గెలుస్తున్నామని బిఆర్‌ఎస్ ఎవరికివారే ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలు నిజం అవుతాయా, లేక ప్రజాభిప్రాయం మరేదైనా ఉంటుందా అనే దానిపై అందరి దృష్టి పడింది. ఏ జెండా ఎగిరేనో, ప్రజలు ఎవరికి అనుకూలంగా తీర్పు ఇవ్వనున్నారో వేచి చూడాల్సిందే...







# గ్రామీణ తపాల ఉద్యోగుల నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలి

<u>*పెన్‌పహాడ్, డిసెంబర్ 2, ప్రభాతవార్త:*</u>

ఈ నెల 12న గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని చేపట్టిన నిరోధిక సమ్మెను జయప్రదం చేయాలని జిడిఎస్‌పిజెసిఏ కన్వీనర్ జి. నాగరాజు, చైర్మన్ రవి పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని ఐఈ సబ్ పోస్ట్ ఆఫీస్ వద్ద సమ్మెకు సంబంధించిన సన్నాహక సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం పోస్టల్ శాక గ్రామీణ తపాల ఉద్యోగుల చేత వెట్టి శాకిరి చేయించుకుంటుందని గత ఎనిమిది సంవత్స రాల క్రితం గ్రామీణ తపాలా ఉద్యోగులకు ఏర్పాటు చేసిన కమలేష్ చంద్ర కమిటీ అందిం చిన సానుకూల సిపారసులను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తోందని అన్నారు. కాలానికి అనుగుణంగా పోస్టల్ శాఖలో వస్తున్న మార్పులకు విదులు నిర్వహిస్తున్న గ్రామీణ తపాల ఉద్యోగులకు పనికి తగిన వేతనం అందించకుండా పర్మినెంట్ చేయకుండా ఇబ్బందులు పాలు చేస్తుందన్నారు. 8 గంటల పని దినాన్ని కల్పిస్తూ అన్ని సౌకర్యాలు కల్పించాలని, గ్రాడ్యుటి 5 లక్షలకు పెంచి హెల్త్ సౌకర్యం కల్పించాలని 12, 24, 36 ఇంక్రిమెంట్లను



వెంటనే అందించాలని తదితర పది డిమాండ్‌తో కూడిన సమస్యలపై చేపట్టిన సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఓ. లింగయ్య, సిహెచ్ పుల్లయ్య, కరుణాకర్, సత్యం, గోపి, ప్రేమ్‌కుమార్, మల్లయ్య, దివ్య, అఖిల, మేరీ, నౌసిన్, చికిత, లావణ్య, వెంకటరమణారెడ్డి, శ్రవణ్, వెంకటాచారి, సుక్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన పూర్వ విద్యార్థులు

<u>*చౌటుప్పల్, డిసెంబర్, 2 ప్రభాతవార్త*</u>



చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 2007-08 పదవ తరగతి పూర్వ విద్యార్థులు జిబ్లక్‌పల్లి గ్రామానికి చెందిన సిరిపంగి రాజేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. రాజేష్‌కు చెందిన ముగ్గురు చిన్నారులను ఆదుకునేందుకు అతడితో చదువుకున్న పూర్వ విద్యార్థులైన స్నేహితులు సమకూర్చిన రూ. 22500ల నగదును శనివారం మృతుని కుటుంబ సభ్యులను పరమార్శించి అందజేశారు. ఈ కార ్యక్రమంలో పూర్వ విద్యార్థులు గంగాపురం పాండు, వరికుప్పల అనిల్, ఎవిరేషి మహేష్, ఎరుకల పాండు, బావండ్లపల్లి సురేష్, లక్ష్మణ్, అశోక్ తదితరులున్నారు.

# వెంకిర్యాల శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వారి ఆలయ పున నిర్మాణం కోసం విరాళం

<u>*బీబీనగర్, డిసెంబర్, 2 ప్రభాతవార్త*</u>

బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలోని శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ పున నిర్మాణం కోసం గ్రామానికి చెందిన మాజీ సర్పంచు స్వర్గీయ రాచమల్ల నరసింహా భార్య బాలమణి, కుమారులు బాలకృష్ణ-శశికళ, రాజలింగం-రేఖ, మనవళ్లు శ్రీకాంత్, గణేష్, మనమరాళ్లు త్రిష, త్రికాంచనలతో కలిపి కుటుంబ సభ్యులు అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ పున నిర్మాణం కోసం గతంలో ఇచ్చిన రూ. 50 వేల విరాళం కాకుండా మరో రూ. 50 వేల విరాళాన్ని శనివారం ఆలయ కమిటీ ప్రతినిధులకు అందజేశారు. అదే విధంగా స్వర్గీయ రాచమల్ల నరసింహా అల్లుడు ముషీరాబాద్ వాస్తవ్యులు పూస బండారి తిరుమలేష్-విజయలక్ష్మీ దంపతులు, కుమారులు మహేష్, రోహిత్ కుటుంబ సభ్యులు సమకూర్చిన రూ. లక్షా 116లను ఆలయ కమిటీ చైర్మన్ రాచమల్ల శ్రీలక్ష్మీ పద్మావతి



శ్రీనివాసులు, ధర్మకర్తలకు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో గ్రామస్తులు రాచమల్ల శ్రీనివాసులు, కసిరెడ్డి పెద్ద నారాయణరెడ్డి, తమ్మలి ఇస్తారి, మద్ది లక్ష్మయ్య, ఆలయ అర్చకులు శ్రీనాధచార్యులు, ధర ్మకర్తలు రాజేశ్వర్, అశోక్ కుమార్‌గుప్తా, మెరుగు శివ, భక్తులు సిలే ఇవరు భానుప్రసాద్ తదితరులున్నారు.

# నాయకుల నివాళులు

<u>*నడిగూడెం, డిసెంబర్ 2 ప్రభాతవార్త*</u>



మండలంలోని వల్లాపురం గ్రామానికి చెందిన వట్టికూటి పుల్లయ్యగౌడ్ మృతి చెందడంతో శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతాపం ప్రకటించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దశదినకర్మలో పాల్గొన్నారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాణాల నాగరాజు, గుండు విజయరామారావు, కోటేశ్వరరావు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పోలింగ్ కేంద్రాలతో ఓటింగ్‌శాతం పెంపు

## -మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత

<u>*మిర్యాలగూడ, డిసెంబర్ 2 ప్రభాతవార్త*</u>



సాధారణ ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు కేంద్ర ఎన్నికల కమిషన్ చేపట్టిన చర్యల్లో భాగంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక పోలింగ్ కేంద్రాలతో ఓటింగ్‌శాతం పెరిగిందని నోడల్ అధికారి, మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత అన్నారు. శనివారం స్థానికంగా ఆమె విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వికలాంగులు, వయో వృద్ధులు, ట్రాన్స్‌జెండర్‌ల కోసం ఏర్పాటు చేసిన అదర్శ పోలింగ్ కేంద్రంలో నమోదైన ఓటర్లందరూ విధిగా ఓటింగ్‌లో పాల్గొనేందుకు మహిళా శిశు సంక్షేమశాఖ చేపట్టిన చర్యలు సత్ఫలితానిచ్చాయన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో 39 ట్రాన్స్‌జెండర్లకు గాను 32మంది (82.5శాతం) తమ ఓటుహక్కును వినియోగించుకున్నారన్నారు. నియోజవర్గ వ్యాప్తంగా ట్రాన్స్‌జెండర్ గుర్తింపు ప్రక్రియను స్థానిక అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చేపట్టి ఫారం-8 ద్వారా ఓటర్లుగా నమోదు చేయించి నిరంతరం పర్యవేక్షణలో వారిని ఓటింగ్‌లో పాల్గొనేలా చేశామన్నారు. అదర్శ పోలింగ్ కేంద్రాన్ని ప్రత్యేకంగా అకర్షనీయంగా అలంకరించి తమను ప్రోత్సాహించినందుకు గాను ట్రాన్స్‌జెండర్ నాయకురాలు దీరావత్ బుచ్చమ్మ హర్షం వ్యక్తం చేశారు. అమె వెంట సెక్టోరియల్ అధికారి రాంబాబు, మున్సిపాలిటి నోడల్ అధికారిణి రేవతి, అంగన్‌వాడీ టీచర్లు బి. నాగమణి, ఎ. అంజలీదేవి, ట్రాన్స్‌జెండర్‌లు గాయత్రి, శ్రీజభవ్య, శ్రావణి, సాయిపల్లవి, మానస తదితరులున్నారు.

# ఘనంగా ఆకాశ దీపోత్సవం

<u>*నడిగూడెం, డిసెంబర్ 2 ప్రభాతవార్త*</u>

స్థానిక శ్రీకోదండరామస్వామి దేవస్థానంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని శనివారం ఆకాశ దీపోత్స వ కార్యక్రమాన్ని ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వ హించారు. భక్తులు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రమిదల్లో ఒత్తులు వేసి నూనె పోసి దీపాలు వెలిగించారు. ఆకాశ దీపోత్స వంలో కూడా నూనె వేసి భక్తిపారవశ్యాన్ని చాటుకున్నారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలు నిర్వ హించారు. ఆకాశ దీపోత్స వ ప్రాధాన్యతను తెలియజేశారు. రత్నవరం, శ్రీరంగా పురం, సిరిపురం, వేణుగోపాలపురం గ్రామాల్లోని శ్రీ కోదండ రామస్వామి ఆలయాల్లో కూడా ఆకాశ దీపోత్స వ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో చేపట్టారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

# దైవచింతనతోనే మానసిక ప్రశాంతత : ఉపేందర్‌రెడ్డి

<u>*ఆలేరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త:*</u>

దైవచింతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి అన్నారు. శనివారం రోజున ఆలేరు మండల కేంద్రం కొల్లూరు గ్రామంలో జనగాం ఉపేందర్‌రెడ్డి దంపతులు కార్తిక మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తి బావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గాజుల దశరత, మాజీ సర్పంచ్ పిల్లలమరి శంకరయ్య, గ్రామశాఖ అద్యక్షులు జనగాం శ్రీపాల్‌రెడ్డి, లింగం, పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# గుండెపోటుతో కాంగ్రెస్ నాయకుడు వెంకట్‌రెడ్డి హఠాన్మరణం

<u>*మాడ్గులపల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త:*</u>



మాడ్గులపల్లి మండలం గంధ్రవానిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కుక్కడం మాజీ ఎంపిటిసి, గంధ్రవానిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ చింతకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి సోద రుడు చింటకుంట్ల వెంకట్‌రెడ్డి(59) శనివారం గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. స్వగ్రామమైన గంధ్రవానిగూడెం గ్రామంలోని ఆయన నివాసంలో ఉమ్మడి వేములపల్లి మండలానికి చెందిన పలువురు నాయకులు ప్రజాప్రతినిధులు చింటకంట్లు వెంకట్‌రెడ్డి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతునికి భార్యతో పాటు కుమారుడు కుమార్తె ఉన్నారు. అజాత శత్రువుగా పేరుగాంచిన చింటకుంట్ల వెంకట్‌రెడ్డి మృతి చెందటం పట్ల ఉమ్మడి వేములపల్లి మండలంలో విషాదచాయలు అలుముకున్నాయి.

# వైభవంగా విష్ణుసహస్రనామ పారాయణములు

<u>*మేళ్ళచెరువు డిసెంబర్ 2 ప్రభాతవార్త*</u>

స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలోగల శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళా ్యణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం కార్తీకమా సోత్స వాల కార్యక్రమాల్లో భాగంగా శ్రీవిష్ణుసహస్ర నామ పారాయణములు, దీపారాధనలు, ఆకాశదీపోత్స వం, విశేష కార్తీకదామోదర అర్చనలు, అభిషేకములు, గుడిసే వలు వైభవంగా జరిగాయి. స్థానికంగా ఉన్నఅన్ని దేవాలయాల్లో కార్తీక మాసోత్స వాలు, ఆకాశ దీపోత్స వములు, దీపారాధనలు ఘనంగా జరిగాయి. ఈ కార్య క్రమాల్లో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణ మాచార్యులు, వెంకటప్రసాదాచార్యులు, వాసుదేవా చార్యులు, కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధన శర్మ, శివధనుంజయశర్మ, భానుకిరణ్‌శర్మ, సురేంద్రశర్మ, సుధాకర్‌శర్మతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కయ్యానికి కాలు దువ్వుతున్న ఆంధ్రప్రదేశ్ పోలీసులు

నాగార్జునసాగర్, డిసెంబర్ 02, ప్రభాతవార్త:
గుంటూరు జిల్లా నాగార్జునసాగర్ విజయపురి సౌత్ పిఎస్‌లో తెలంగాణ ఎస్‌పిఎఫ్‌పోలీసులపై రెండు కేసులు నమోదు. నాగార్జునసాగర్ ప్రాజెక్టుపై యుద్ధ వాతావరణం కంటిన్యూ అవుతోంది.నిన్న ఏపి పోలీసులపై తెలంగాణ పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే ఇవాళ తెలంగాణ పోలీసులపై ఏపి పోలీసులు కేసు నమోదు చేశారు. ఫల్నాడు విజయపురి పిఎస్‌లో ఏపి ఇరిగేషన్ అధికారులు ఫిర్యాదు చేశారు. సాగర్ డ్యామ్‌పై తమ విధులను అడ్డుకున్నారని ఏఎస్‌ఐ సోమల నాయక్ ఫిర్యాదు చేశారు. మేరకు సెక్షన్ 447,341, రెడ్ విత్ 34 సెక్షన్‌ల ఇరిగేషన్ అధికారుల ఫిర్యాదు మేరకు సెక్షన్ 407, 341,రెడ్ విత్ 34 ఐపిసి సెక్షన్‌ల కింద కేసు నమోదు ఏపి పోలీసులు కేసు నమోదు చేశారు.



## సాగర్‌లో ముగిసిన ఉత్కంఠత

### అర్ధరాత్రి వరకు కుడికాలువ గేట్లు మూసివేయనున్నట్లు సమాచారం

నాగార్జునసాగర్, డిసెంబర్ 02, ప్రభాతవార్త: నాగార్జునసాగర్ కుడి కాలువ నుండి ఎటువంటి అనుమతి లేకుండా నవంబర్ 29 బుధవారం నుండి విడుదల చేస్తున్న నీటిని శనివారం కెఆర్ఎంబి ఉన్నతాధికారులు ఆదేశాల ప్రకారం రెండు గేట్లను శనివారం అర్ధరాత్రి వరకు మూసివేయనున్నట్లు డ్యామ్ అధికారులకు తెలిపారు. ఇది ఇలా ఉండగా కేంద్ర బలగాలు శుక్రవారం రాత్రి నాగార్జునసాగర్ చేరుకున్నారు. సాగర్ డ్యాంపై పూర్తిస్థాయిలో భద్రతా చర్యలు చేపట్టారు. శనివారం ఉదయం నాగార్జునసాగర్ డ్యాం వద్ద ఇరు రాష్ట్రాలకు చెందిన ప్రాజెక్టు అధికారులతో కెఆర్ఎంబి ప్రతినిధులు సమావేశం జరిపి జలశక్తి విభాగం అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు కుడికాల్వను ఒకగేటు మూసివేశారు. అర్ధరాత్రి వరకు మరొక గేటును మూసివేయనున్నట్లు అధికారులు తెలిపారు. దీంతో గత మూడు రోజుల నుండి కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడింది.



## కౌంటింగ్ కేంద్రాల బందోబస్తు పరిశీలించిన ఎస్పీ



సూర్యాపేటక్రైం, డిసెంబర్ 2, ప్రభాతవార్త:
3వ తేదీన జిల్లా కేంద్రంలో గల వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు అసెంబ్లీ ఎన్నికల లెక్కింపు సందర్భంగా పోలీస్ బందోబస్తు రక్షణ వలయాన్ని ఎస్పీ రాహుల్‌హెగ్డే పరిశీలించారు. మూడంచెల్లో పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని 500 మంది సిబ్బంది బందోబస్తు నిర్వహిస్తారని, ఆర్మ్డ్ సిబ్బంది, సీసీ టీవీ కెమెరాలు పహారా ఉన్నది, పూర్తిగా బారికేడింగ్ చేశాం అని ఎస్పీ తెలిపారు. 144 సెక్షన్ అమలు కొనసాగుతుంది. గుంపులుగా చెరవద్దు అని తెలిపారు. ప్రజలు, రాజకీయ పార్టీలు, ఏజంట్లు సహకరించాలని తెలిపారు. రిటర్నింగ్ అధికారి జారీ చేసిన ఫోటో గుర్తింపు కార్డు భద్రతా సిబ్బందికి చూపిస్తేనే కౌంటింగ్ కేంద్రానికి ప్రవేశం గలదు. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్, ఫైర్ వస్తువులు, లైటర్ల వంటి నిషేధిత వస్తువులను కౌంటింగ్ హాల్లోకి తీసుకెళ్లడానికి అవకాశం లేదు అన్నారు. ఎస్పీ వెంట డీఎస్పీ నాగభూషణం, రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాజేష్, పట్టణ సీఐ రాజశేఖర్, రూరల్ సీఐ అశోక్‌రెడ్డి, ఆర్ఐ నారాయణరాజు ఉన్నారు.

## కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించాలి

### శిక్షణా కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఆర్.వి.కర్ణన్



ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ
అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అధికారులను కోరారు. శనివారం కలెక్టరేట్లోని ఉదయాదిత్యభవన్‌లో అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణపై అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్‌తోపాటు కౌంటింగ్ అబ్జర్వర్లు ప్రతీపాల్‌చౌహాన్ (యస్‌సియస్), ఆర్.మనుల్‌రాజ్ (యస్‌సియస్), జైనేంద్రసింగ్ (యస్‌సియస్)లతో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 3న ఉదయం 8గంటలకు తిప్పర్తి మండలం మని శెట్టి దుప్పలపల్లిలో గల గోదాముల్లో జిల్లాలోని 6అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభ మవుతుందని, ముందస్తుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ఉంటుందన్నారు.ప్రతి నియోజకవర్గానికి 14 కౌంటింగ్ టేబుల్, ఒక పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు టేబుల్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రతిటేబుల్ వద్ద కౌంటింగ్ సూపర్వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్, మైక్రోఅబ్జర్వర్ బృందంగా విధులు నిర్వహిస్తారని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి రిజర్వ్‌బృందాలు, పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు బృందాలు అందుబాటులో ఉంటాయన్నారు.ఏదేని సమస్య తలెత్తితే రిటర్నింగ్ అధికారికి తెలియజేయాలన్నారు. మైక్రోఅబ్జర్వర్లు కౌంటింగ్ ప్రక్రియను గమనించాలని, ఎలాంటి సమస్య తలెత్తకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రతి రౌండ్ వారి వివరాలు ఆర్వోకు అందేలా చూడాలన్నారు. అదేవిధంగా కౌంటింగ్ ఏజెంట్లకు రిజల్ట్ చూపించి సంతకాలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్‌పాటిల్, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రామిక్, నోడల్ ఆఫీసర్లు వెంకయ్య,రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత



శాలిగౌరారం 02 ప్రభాతవార్త
శాలిగౌరారం ప్రాజెక్టు చెంతనే వెలిసిన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం ఆవరణలో ప్రతిష్టించిన శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహం ఏర్పాటు చేసి 40 రోజులు పూర్తయిన సందర్భంగా శనివారం మండలి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆంజనేయ స్వామి విగ్రహ నిర్మాణ దాత చాడ కిషన్‌రెడ్డి ఇందిర దంపతులు, కుమారుడు చరిత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మండలి పూజ నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేసిన అనంతరం కిషన్‌రెడ్డి మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధి కోసం తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని అన్నారు. ప్రజలు సుఖ సంతోషాలతో పాటు పాడి పంటలు బాగా వృద్ధి చెంది అభివృద్ధి చెందాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు. అనంతరం దేవాలయ ధర్మకర్తలు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శేషం జగన్నోనాచార్యులు, రామగిరి వాస్తవ్యులు చామల సృజన రామ్‌రెడ్డి, గ్రామస్తులు వాడపల్లి జగన్, కూరం వెంకన్న, చిలుకూరి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలకు అధికారుల అండ

కోదాడ టౌన్, ప్రభాతవార్త :
కోదాడ మున్సిపల్ పరిధిలోని పలు అక్రమ నిర్మాణాలకు అధికారుల యొక్క అండ పరోక్షంగా లభిస్తుందని ఆరోపణలు వినవడుతున్నాయి. నిబంధనల మేరకు ఎలాంటి నిర్మాణం చేపట్టాలన్న మున్సిపల్ శాఖ అనుమతి అవసరం అయినప్పటికి ఎలాంటి అనుమతులు లేకుండా పెద్ద సంఖ్యలో నిర్మాణాలు కొనసాగడంతో మున్సిపాలిటీకి రావాల్సిన లక్షలాది రూపాయల ఆదాయం కోల్పోవడం జరుగుతుంది. దీనికి తోడు నిబంధనలు ఉల్లంఘించి తీసుకున్న పరిధి అనుమతుల కన్నా అధిక పరిమాణంలో నిర్మాణాలు చేపట్టినప్పటికి సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. మున్సిపల్ పరిధిలో నిర్మాణాలపై పట్టణ ప్లానింగ్ విభాగం ఉన్నప్పటికి మామూళ్ళ మత్తులో ఈ వ్యవహారాలను చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు చోటుచేసుకుంటున్నాయి. నిబంధనలు ఉల్లంఘించిన నిర్మాణాలపై చర్యలు తీసుకునేందుకు ఆర్డీవో, డీఎస్పీ, మున్సిపల్ కమీషనర్, ఫైర్ ఆఫీసర్, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ డీఈలతో కూడిన టాస్క్ ఫోర్స్ ఉన్నప్పటికి కోదాడ మున్సిపాలిటీలో నేటి వరకు అక్రమ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. అధికారికంగా మున్సిపల్ శాఖ టాస్క్‌ఫోర్స్ బృందానికి 23 అక్రమ నిర్మాణాలు ఉన్నాయన్న నివేదికలు ఇచ్చినప్పటికి నేటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక ఉన్న కారణాలు ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇటీవల స్థానిక బైపాస్ వద్ద అయ్యప్పదేవాలయం వద్ద ఒక మద్యం దుకాణం ఏర్పాటు చేయడంపై పలువురు అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికి సదరు నిర్మాణం అక్రమం అని నివేదిక ఇచ్చినప్పటికి నూతనంగా మరోమారు వారికి అవకాశం ఇవ్వడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో అనేక దుకాణాలలో వృత్తి లైసెన్స్ లేనప్పటికి సంబంధిత అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరించడంతో మున్సిపల్ కార్యాలయానికి రావాల్సిన లక్షల రూపాయల ఆదాయం కోల్పోతున్నట్లు అయ్యింది.



టౌన్ ప్లానింగ్ విభాగంలోని సిబ్బంది నిత్యం పట్టణంలో సంచరిస్తూ అనుమతి లేని నిర్మాణాలను అడ్డుకోవాల్సి ఉండగా సదరు నిర్మాణాలను ఒక స్థాయి వరకు వచ్చిన అనంతరం హడావుడి చేయడంతో సంబంధిత యజమానుల నుండి ముడుపులు స్వీకరించి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి. ఇలాంటి అనుమతులు లేని నిర్మాణాలను విద్యుత్ సంస్థ సైతం తమ సేవలను అందించడం గమనార్హం. నిబంధనల మేరకు మున్సిపల్ శాఖ నుండి నిర్మాణపు అనుమతులు లేని ప్రదేశాలలో ఎలాంటి విద్యుత్ సౌకర్యం కల్పించరాదన్న నిబంధనలు ఉన్నప్పటికి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఉదారంగా సర్వీసులను మంజూరు చేస్తూ అనధికార నిర్మాణాలను సక్రమంగా కొనసాగించేందుకు సహకరిస్తున్నట్లు కనిపిస్తుంది. ఇప్పటికైనా మున్సిపల్ కార్యాలయంలోని టౌన్ ప్లానింగ్ విభాగం, విద్యుత్ శాఖ సంయుక్తంగా అనుమతులు లేని నిర్మాణాలపై చర్యలు తీసుకున్నట్లయితే మున్సిపల్ శాఖకు రావాల్సిన లక్షలాది రూపాయల ఆదాయం లభ్యమయ్యే అవకాశం ఉంది.



## ధరఖాస్తుల ఆహ్వానం

త్రిపురారం, 2డిసెంబర్,ప్రభాతవార్త:
తెలంగాణ ఓపెన్ స్కూల్ ఆధ్వర్యంలో ఓపెన్ టెన్త్,ఇంటర్ ప్రవేశాల కొరకు ఈ నెల 11లోగా ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా పరిషత్ చెన్నాయిపాలెం ప్రధానోపాధ్యాయులు, ఓపెన్ స్కూల్ సొసైటీ సమన్వయకర్త ఉమ్మడి సైదిరెడ్డి,సహ సమన్వయకర్త మాలోతు దశరథ నాయక్‌లు కోరారు.శనివారం స్థానికంగా వారు విలేకరులతో మాట్లాడుతూ చదువు మధ్యలో మానేసినవారు పదవ తరగతి, టెన్త్ పాస్ అయినవారు ఒకే ఏడాదిలో ఇంటర్ పూర్తి చేసేందుకు అవకాశం ఉందన్నారు. అవసరమైన ధృవపత్రాలతో నిర్ణీత సమయంలోగా తమను సంప్రదించాలన్నారు. ఇతర వివరాలకు 9849573645, 8555917912ను సంప్రదించాలన్నారు.

# మొక్కుబడిగా మండల పరిషత్ సర్వసభ్య సమావేశాలు

## సమావేశాలకు హాజరుకాని ప్రజా ప్రతినిధులు... కోరం కోసం నిరీక్షణ



**నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 2 ప్రభాతవార్త**

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజా సమస్యలను మండల పరిషత్ సర్వసభ్య సమావేశం దృష్టికి తీసుకు వచ్చి చర్చించాల్సిన ప్రజా ప్రతినిధులు గైర్హాజర్ కావడంతో సమావేశాలు మొక్కుబడిగా సాగుతున్నాయి. శనివారం నేరేడుచర్ల మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి లకుమళ్ల జ్యోతి భిక్షం అధ్యక్షతనజరిగింది. మండలంలో 7గురు ఎంపిటిసిలు ఉండగా ఎంపిపితో కలిసి చిల్లేపల్లి ఎంపిటిసి తిప్పన లక్ష్మి, కల్లూరు ఎంపిటిసి నందిపాటి నాగవేణి, సోమవరం ఎంపిటిసి వస్కుల మధురవాణిలతో నలుగురు ఎంపిటిసిలు, 17 మంది సర ్పంచ్‌లకుగాను చిల్లేపల్లి, కందుల వారి గూడెం, పెంచికల్‌దిన్న, వైకుంఠాపురం, కల్లూరు సర్పంచ్‌లు కొడిద మనోజ్, వేము ప్రియాంక, సుంకర వాణి, తాటికొండ అమృతారెడ్డి, పల్లెపంగు నాగరాజు 5గురు మాత్రమే నేటి సమావేశానికి హాజర య్యారు. ట్రాన్ ్స కో, వ్యవసాయ, విద్యుత్, సాంఘిక సంక్షేమం, వైద్య ఆరోగ్యం, గ్రామీణాభివృద్ధి, విద్య శాఖల అధికారులు మాత్రమే హాజరై ప్రగతి నివేదికలను వినిపించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించాల్సిన సమావేశాలకు ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరు కావడంలో అలసత్వం వహిస్తున్నారు. కొన్ని శాఖల అధికారులు క్రిందిస్థాయి సిబ ్బందిని సమావేశాలకు పంపుతున్నారు. ఈ విషయంపై ప్రతి సమావేశంలో చర్చించినప్పటికీ ఫలితం కనిపించడం లేదు. ఈ సమావేశాలకు మాత్రం ఎన్నికల విధులకు అధికారులు ఉండటంతో అన్ని శాఖల అధికారులు హాజరుకాలేదు. కానీ గతంలో జరిగిన సమావేశాలలో పూర్తిస్థాయిలో అధికారులు హాజరైన సమావేశాలు లేవు. ప్రజా ప్రతినిధులు సైతం గ్రామాల్లో సమస్యలు పరిష్కరించడానికి హాజరు కావలసి ఉండగా హాజరు కావడంలేదు. హాజరైన ప్రజా ప్రతినిధులు సైతం సమావేశం ప్రారంభంలో కొంత మంది ఉంటున్నారు. సమావేశం చివరిలో కొంతమంది హాజరవుతున్నారు. ప్రతి సమావేశానికి కోరంలేక నిర్దేశించిన సమయానికి సమావేశాలు జరగడం లేదు. కోరం పూర ్తయ్యేవరకు వేచి చూసి ఆలస్యంగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. నిబంధనల ప్రకారం మూడు నెలలకొకసారి సమావేశాలు నిర్వహించాలని నిర్వహిస్తున్నారు కానీ అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరుకాకపోవడంతో సర్వసభ్య సమావేశాల లక్ష్యం నెరవేరడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు మండలపరిషత్ సమావే ేశాలకు హాజరై ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని పలువురు కోరుతున్నారు. ఈ సమావేశంలో జడ్పీటిసి రాపోలు నర్స య్య, ఎండివో శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓడినా గెలిచినా ప్రజాపక్షమే

**కోదాడ రూరల్, ప్రభాతవార్త:**

అసెంబ్లీ ఎన్నికల్లో కోదాడ నియోజకవర్గంలో ఓడినా గెలిచినా ప్రజల పక్షం ఉంటానని సీపీఎం కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి మట్టిపల్లి సైదులు అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని సుందరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కోదాడ నియోజకవర్గంలో అనేక ప్రజా సమస్యలు ఉన్నాయని, వాటి పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అనేక సమస్యలను ప్రజల దృష్టికి తీసుకువెళ్లామని అన్నారు. సీపీఎం పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లామని అన్నారు. కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు సిపిఎం పార్టీని, ఎర్రజెండాను ఆదరించారని అన్నారు. తన గెలుపు కోసం పనిచేసిన పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులకు పార్టీ సభ్యులకు, కళాకారులకు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ఎన్నికల సందర్భంగా సహకరించిన ఎన్నికల అధికారులకు, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆదివారం రాబోయే ప్రజా తీర్పును గౌరవిస్తానని, భవిష్యత్తులో ప్రజల మనసులను గెలుచుకుంటానని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, సిపిఎం పట్టణ కార్యదర్శి మిట్ట గనుపుల ముత్యాలు, ప్రజా సంఘాల నాయకులు షేక్ సైదా, బచ్చల కూర స్వరాజ్యం తదితరులు పాల్గొన్నారు.



# రికార్డు స్థాయిలో పోలింగ్

**కూడికలు తీసివేతల్లో అభ్యర్థులు**

**యువ ఓటర్ల పైనే కాంగ్రెస్ ఆశలు**

**సంక్షేమ పథకాల గెలిపిస్తాయిన్న ధీమాలో**

**బిఆర్ఎస్ ఎవరు ధీమా వారిదే**

**గుండాల, ప్రభాతవార్త :**

ఉమ్మడి జిల్లాలో ఆలేరు నియోజకవర్గంలో అత్యదిక పోలింగ్ నమోదైంది. వాస్తవంగా ఉమ్మడి జిల్లాలో అత్యధిక మండలాలు కలిగిన ఏకైక నియోజకవర్గంలో ఉందంటే అది ఆలేరు నియోజకవర్గం. ఆలేరు అసెంబ్లీ స్థానానికి గురువారం జరిగిన పోలింగ్ రికార్డు స్థాయిలో ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. అందులో బొమ్మలరామారం మండలంలో అత్యధికంగా 93.64 శాతం మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోవలసి ఉండగా ఇందులో రెండు లక్షల 11వేల, 744మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇది ఇలా ఉంటే యువ ఓటర్ల పైనే గంపెడు ఆశలు పెట్టుకొని కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్య గెలుపై ప్రత్యేక ధీమాలో ఉన్నారు. కాగా స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల పనితీరుపైనే గెలుపుపై గట్టి ధీమాతో ఉన్నారు. ఇది ఇలా ఉండగా శుక్రవారం గెలుపు ఓటములపై ఆయాపార్టీల అభ్యర్థులు గెలుపు కోసం పనిచేసిన నాయకులనుంచి మొదలుకొని కార్యకర్తలు వరకు ఏఏ గ్రామాల్లో ఏఏ పోలింగ్ స్టేషన్లో ఎన్నెన్ని ఓట్లు పడతాయో కూడికలు, తీసివేతల్లో నిమగ్నమైనట్లు కనిపిస్తుంది. కాగా ఆదివారం వెలువడే ఫలితాల్లో తమ అభ్యర్థి గెలుపు సాధించాలంటూ ఆయా పార్టీల అభ్యర్థుల తరపున విస్తృతస్థాయిలో గ్రామాల్లో ప్రచారం చేసిన కార్యకర్తలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ప్రధానంగా గత అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి 30వేల పైచిలుకు మెజార్టీతో గెలుపొందగా ప్రస్తుతం గెలుపు ఓటములపై ఇరువు వర్గాలు తామే గెలుపు ఓటములపై ఇరువు వర్గాల తామే గెలుస్తామన్న ధీమాల్లో ఉన్నప్పటికీ మెజార్టీతో తగ్గిన గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలిచి తీరుతారన్న ధీమాలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గంపడి ఆశలతో ఉండటంతో పాటు పార్టీ క్యాడర్‌కు భరోసా నింపుతున్నట్లు కనిపిస్తుంది. ఏది ఏమైనా మరో 36గంటలు గడిస్తే అభ్యర్థుల భవితవ్యం ఉండడంతో అభ్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. వాస్తవంగా ఇంటలిజెన్స్ నివేదికలు బిఆర్ఎస్ వైపు మొగ్గు చూపుతుండగా ఒపినియన్ పోల్స్ కాంగ్రెస్ వైపు మోగ్గు చూపుతుండడంతో అభ్యర్థుల్లో తీవ్ర ఉత్కంఠత నెలకొన్నది.

## అంగరంగ వైభవంగా శ్రీ రాధాకృష్ణ కళ్యాణ మహోత్సవం

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ పరిధిలో గల రామిశెట్టి పల్లెలో బావానంద రాధాకృష్ణ మఠం 32వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం శ్రీ రాధాకృష్ణ కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామివారిని ఎదుర్కోలు కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం వేద బ్రాహ్మణులు వేద మంత్రో చరణాలతో కళ్యాణ తంతును కమనీయంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారికి మహిళలు ఒడిబియ్యం పోసి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని మహాత్మ అప్పాల విశ్వనాధ గురుదేవుల దివ్య ఆశీస్సులతో శ్రీ పాండురంగ ఆశ్రమం వారి పర్యవేక్షణలో నిర్వహించారు. కార్యక్రమం నిర్వాహకులు గట్టు బాలయ్య, గట్టు రాజయ్య, గట్టు వెంకటేశం, పాండురంగ ఆశ్రమం వేద బ్రాహ్మణులు అప్పాల సత్యనారాయణ శర్మ, విఠల్ శర్మ, రసరాజు శర్మ, అప్పల గోపాల శర్మ, భవానంద శర్మ, సర్పంచ్ పోగుల ఆంజనేయులు, మాజీ సర్పంచ్ తడక బాలరాజు, రంగ శంకరయ్య, సుంకరి సెట్టయ్య, పలుగుల శ్రీనివాస్, కందుకూరి అమర్నాధ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగుపై రైతులకు అవగాహన



**నాగారం 02 ప్రభాతవార్త**

నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో శనివారం పత్తి పంటలో అధిక సాంద్రత పద్ధతి సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కెవికె సస్యరక్షణ శాస్త్రవేత్త డి.ఆదర్శ మాట్లాడుతూ పత్తి పంటలో అధిక సాంద్రత పద్ధతి సాగు అవలంబించడం ద్వారా రైతులు అధిక దిగుబడి పొందవచ్చని అన్నారు. ఈ సాగును అవలంబించడం ద్వారా జాతీయ ఆహార భద్రత మిషన్ నుండి నేరుగా రైతు ఖాతాలోకి విత్తనాలు, మొక్క శాఖీయ పెరుగుదలను నివారించడానికి వాడే మెపిక్వాటుక్లోరైడ్ సమగ్ర సస్య రక్షణ చర్యలు చేపట్టడం ద్వారా అయ్యే ఖర్చు సుమారుగా ఒక ఎకరానికి రూ.6000 వరకు రైతు ఖాతాలోకి నేరుగా వేయడం జరుగుతుందని తెలిపారు. అధిక సాంద్రత పద్ధతిలో చీడ పీడల యజమాన్యం గురించి సస్యరక్షణ చర్యలైన లింగాకర్షక బుట్టలు, జిగురు అట్టలు (నీలం, పసుపు, తెలుపు రంగులు) వాటిని వాడుకునే విధానాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. పత్తి సాగులో చేపట్టాల్సిన మెలకువలు, ఎరువుల యజమాన్యం, మొక్క ఎదుగుదల నియంత్రికాలైన మెపిక్వాట్ క్లోరైడ్(చమత్కార్) దాని యొక్క ఉపయోగాలపై రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కెవికె ఇన్‌చార్జి ప్రోగ్రాం కోఆర్డినేటర్ నరేష్, రాశి సీడ్స్ ప్రాజెక్టు ఆఫీసర్ టి.నరేష్, కృషి విజ్ఞాన కేంద్రం యంగ్ ప్రొఫెషనల్స్ విక్రమ్, సంతోష్, మౌనిక, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం



**మఠంపల్లి డిసెంబర్ 2 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మిసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామినిత్యకళ్యాణంను అర్చకులు శాస్రో క్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శనివారం ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తులనడుమ అర్చ కులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజాకార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీ నారాయణచార్యులు, లక్ష్మినర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

వాసాలమర్రి గ్రామానికి చెందిన బొల్లారం లలిత మృతి చెందడంతో ఆమె కుటుంబాన్ని గ్రామ సర్పంచ్ పోగుల ఆంజనేయులు పరామర్శించి రూ.6వేలు ఆర్థిక సహాయాన్ని ఆమె కుమారుడు బొల్లారం ప్రభాకర్‌కు శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బొల్లారం రవి, నాయకులు పలుగుల ప్రకాష్, బొల్లారం ప్రవీణ్ కుమార్, బొల్లారం శ్రీనివాస్, బొల్లారం శ్రీహరి, బొల్లారం కృష్ణ పాల్గొన్నారు.



# కొత్త ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేయాలి

–మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ, డిసెంబర్ 2 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో ప్రజాపోరాటం నిర్వహిస్తామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గస్థాయి ముఖ్యకార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఎన్నికల్లో డబ్బులు, మద్యం, మాంసం విచ్చలవిడిగా పంపిణీ చేసి ఓటర్లను ప్రలోభపెట్టారని ఆరో పించారు. కోట్ల రూపాయలు చేతులుమారినప్పటికీ ఎన్నికల అధికారులు ఏ మాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. రాష్ట్రంలో ఏర్పడే కొత్త ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేయాలని కోరారు. ప్రధాన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, ప్రజా ప్రభుత్వానికి మద్దతు ఎప్పుడు ఉంటుందని, ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తే పోరాటాలతో ప్రజలను చైతన్యవరుస్తామన్నారు. గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయా



లని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్, జిల్లా నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, పాండు, రవినాయక్, శశిధర్‌రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, వినోద్ నాయక్, గోవర్ధన, శ్రీనివాస్‌యాదవ్, సైదులు, సైదమ్మ, కరీమునిసాబేగం, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు విద్యార్థుల చేయూత : ఎంఇఓ

మిర్యాలగూడ, డిసెంబర్ 2 ప్రభాతవార్త



విద్యార్థుల్లో సేవాభావం పెంపొందించేందుకు గురువులు, తల్లిదండ్రులు చొరవ చూపాలని మిర్యాలగూడ మండల విద్యాధికారి బాలాజీనాయక్ అన్నారు. శనివారం స్థానిక శ్రీసాయిటెక్నోస్కూల్లో విద్యార్థులు విరాలు సేక రించి దివ్యాంగులకు ఆర్థిక సహాయం, నిత్యావసర వస్తువులు అందజేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంఇఓ బాలాజీనాయక్ మాట్లాడుతూ చిన్నతనం నుండే విద్యార్థుల్లో పేదవారికి సహాయం చేయాలన్న గురువులు, తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. విద్యార్థుల్లో అలాంటి పెంపొందించిన ప్రిన్సిపల్ కందాల శ్రీనివాసాచారిని అభినందించారు. ఇదే స్ఫూర్తితో ప్రతి ఒక్క పాఠశాలలో విద్యార్థుల్లో సేవాభావాన్ని పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వసంత, సత్యావతి, వరలక్ష్మి, పుష్పమ్మ, సౌమ్య, మాధవి, అనూష, లావణ్య, ఉమా, విజయలక్ష్మి, సునీత, కవిత, రవి, రఫీ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నివాళులర్పించిన నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి

పెద్దవూర, డిసెంబర్ 2 ప్రభాతవార్త:



నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం,పెద్దగూడెం గ్రామానికి చెందిన, పెద్దవూర ఎంపిడిఓ కార్యాలయ సబార్డినేటర్ కురాకుల రామలింగయ్య శనివారం గుండెపోటుతో మరణించడం జరిగింది. నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి కురాకుల రామలింగయ్య పార్థివ దేహాన్ని సందర్శించి, పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. నివాళులర్పించిన వారిలో ఎంపిపి చెన్ను అనురాధ సుందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ మల్లారెడ్డి, పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, చింతపల్లి సర్పంచ్ సుంకిరెడ్డి సంజీవరెడ్డి, మాజీ సింగిల్‌విండో ఛైర్మన్ బెదుదురి వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పవన్, బిఆర్ఎస్ నాయకులు వెంకట్‌రెడ్డి, రిక్కల పెద్దఅచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో ప్రభుత్వ ఉద్యోగి అనారోగ్యంతో మృతి

పెద్దవూర, డిసెంబర్ 2 ప్రభాతవార్త:

విధి నిర్వహణలో ఉంటూనే అనారోగ్యంతో ప్రభుత్వ ఉద్యోగి మృతి చెందిన సంఘటన పెద్దవూర మండలంలో శనివారం జరిగింది. పెద్దవూర ఎంపిడిఓ రమేష్ దీనదయాల్ తెలిపారు. మండలంలోని పెద్దగూడెం గ్రామానికి చెందిన కూరాకుల రామలింగయ్య(57) పెద్దవూర మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో 10ఏళ్ల నుంచి ఆఫీస్ సబార్డినేట్ పని చేస్తున్నారు. ఆయన గత కొద్ది నెలల నుంచి లివర్ సంబంధించిన జబ్బుతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో గత నెల రోజుల నుంచి సెలవులో ఉంటూ ఇంటివద్దనే ఉంటున్నారు. శనివారం ఉదయం మృతి చెందారని ఎంపిడిఓ తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులను ఎంపిడిఓ రమేష్, హాలియా ఎంపిడిఓ లక్ష్మి, ఎంపిఓ విజయకుమారి, కార్యదర్శి శ్యాంసుందర్, రవి, వెంకట్, ఎల్లయ్య ఇతర సిబ్బంది పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రభుత్వ ఉద్యోగి కావడంతో దహన సంస్కార ఖర్చులకు ప్రభుత్వం అందించిన రూ.20వేలు మృతుని కుమారుడు వినోద్‌కు అందజేశారు. మృతునికి భార్య కుమార్తె, బిటెక్ చదివిన కుమారుడు ఉన్నారు. ఈయన మృతితో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వాముల ఇరుముడులు

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 2 ప్రభాతవార్త



మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వెంచేసియున్న శ్రీపార్వతి భీమలింగేశ్వరస్వామి దేవస్థానంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం ఎరగాని రామస్వామి ఆధ్వర్యంలో ఘనంగా శనివారం జరిగింది. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములకు శరణుఘోషలతో అయ్యప్పస్వామి సంకీర్తనలతో మార్మోగుతూ ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు ఎరగాని గురవయ్య, గుర్రం వెంకన్న,ఎరగాని వీరస్వామి, గంధసిరిగురవయ్య, గువ్వల నాగేశ్వరరావు, తాళ్ల గురవయ్య, పెనుబల్లి వెంకన్న, ఎరగాని సతీష్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి, ప్రాణదాతలు అవ్వండి

–బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ

మునగాల ప్రభాతవార్త:



రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని బీసీ విద్యార్థి సంఘ జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ పిలుపునిచ్చారు. కోదాడలోని శ్రీ హృదయ హాస్పల్‌లో రక్తహీనతతో బాధపడుతున్న మునగాల మండలం మాధవరం గ్రామానికి చెందిన పశువుల వీరమ్మ అనే రోగికి ఓ పాజిటివ్ బ్లడ్‌ను బ్లడ్ బ్యాంకులో పచ్చిపాల రామకృష్ణ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సామాజిక స్పృహతో సాటి మనిషికి సహాయం చేయాలని, ధనవంతులు దానం చేస్తే బీదవారు ఉండరని, ప్రతి ఒక్కరూ సహాయం చేసే గుణాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.

## జునుత్ల గ్రామంలో అలిపిరిగుట్ట పైన తెలిపిన ఆంజనేస్వామి

గుర్రంపోడ్, డిసెంబర్ 02, ప్రభాతవార్త:

గుర్రంపోడ్ మండల పరిధిలో గల జునుత్ల గ్రామం సమీపంలో అలిపిరి గుట్టపైన గత కొన్ని రోజుల క్రితం ఆంజనేస్వామి విగ్రహం గుట్టమీద ఉన్నట్లు జూనుత్ల గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఆంజనేయ స్వామి మాల దీక్షలో ఉన్నాడు. అతను దీక్ష ప్రతిక్షించిన రోజు నుండి ప్రతి రోజు స్వామి గుట్టపైన వెతికారు. అలా వెతకడం ద్వారా పెద్ద రాయి పక్కన ఉన్నటువంటి పుట్టలో స్వామివారు ఉన్నట్లు గ్రహించి ఆ పుట్టను తవ్వగా అందులో నుండి ఆంజనేస్వామి విగ్రహం కనిపించడం జరిగింది. అలా కనిపించినప్పుడు నుండి స్వామికి రోజువారిగా పూజలు నిర్వహించడం జరుగుతుంది. స్వామి విగ్రహం అక్కడ వెలిసిందని తెలుసుకొని చుట్టప్రక్కల గ్రామాల నుండి ప్రజలు వెళ్ళి దర్శనాలు చేసుకొని వస్తున్నారు. గ్రామానికి చెందిన పలువురు గ్రామ పెద్దలు యువత రాకపోకలకు మరియు గుట్ట పైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు.



## పాల్వాయి గ్రామంలో అంగరంగ వైభవంగా రాములవారి 13వ వార్షికోత్సవం

గుర్రంపోడ్, డిసెంబర్ 02, ప్రభాతవార్త:

పాల్వాయి గ్రామంలో రాములవారి 13వ వార్షికోత్సవం పురోహితులు రామడుగు సురేందర్ శర్మ మరియు నిమ్మగడ్డ సత్యనారాయణ శర్మ సమక్షంలో రాముల వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కళ్యాణంలో గ్రామ పెద్దలు మరియు యువత సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ పాల్గొన్నారు. రాములవారి కల్యాణం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గట్టుపల్లి నిర్మల మణిపాల్‌రెడ్డి, బైరెడ్డి సత్యనారాయణ, గిరి, రమేష్, గిరి వెంకటయ్య, బొడ్డుపల్లి జానయ్య, కొట్ట వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు సర్వం సిద్ధం

**- కౌంటింగ్ సెంటర్ వద్ద మూడెంచేలా భద్రత ఏర్పాట్లు**
**- ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు**

సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 02, ప్రభాతవార్త ః







రాజన్న సిరిసిల్ల జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. తంగళపల్లి మండలం బద్దెనపల్లి గ్రామంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల వేదికగా సిరిసిల్ల, వేములవాడ నియోజక వర్గాలకు సంబందించి ఓట్ల లెక్కింపు ఆదివారం చేపట్టనున్నారు. ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. సాయంత్రానికి పూర్తి పలితాలు వెలువడనున్నాయి. ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద కేంద్ర పోలీస్ బలగాలతో మూడంచల విదానంతో పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. ఎలాంటి సంఘటనలు జరగకుండ కేంద్ర బలగాలు, ఆర్మడ్ రిజర్వ్ బలగాలు, స్థానిక పోలీస్ బలగాలతో భద్రత చర్యలు తీసుకుంటున్నారు. కౌంటింగ్ కేంద్రంతో పాటు జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉంటుంది. లెక్కింపు కేంద్రంతో పాటు జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉన్నందున నలుగురు కానీ అంతకుంటే ఎక్కువగా గుంపులు గుంపులుగా తిరగవద్దని పార్టీ జెండాలు, పార్టీ కండువాలు, గుర్తులు, ప్లకార్డ్సు ప్రదర్శించవద్దని, మైకులు, దర్నాలు, రాస్తారోకోలు, ఊరేగింపులకు అనుమతి లేదు. రెండు నియోజకవర్గాలకు అదే పాఠశాలలో వేరు వేరుగా కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఒక్కో నియోజకవర్గంలో 14 ప్లస్ 1 చొప్పున టేబుళ్ల ఏర్పాటు చేస్తున్నారు. ముందస్తుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు లెక్కించనున్నారు. పోస్టల్ బ్యాలెట్‌కు సంబందించి వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గంకు 3 టేబుళ్ల ఏర్పాటు చేసి ఒకే రౌండ్‌లో లెక్కింపు పూర్తి చేస్తారు. సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గంకు 4 టేబుళ్ల ఏర్పాటు చేసి ఒకే రౌండ్‌లో లెక్కింపు పూర్తి చేయనున్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం కౌంటింగ్ హాలులో 14 టేబుళ్లను ఏర్పాటు చేయనున్నారు. ప్రతి టేబుల్ వద్దకౌంటింగ్ సూపర్‌వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్, మైక్రో అబ్జర్వర్ ఒక బృందంగా విధులు నిర్వహిస్తారు. సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గంలో 21 రౌండ్లు, వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గంలో 19 రౌండ్లలో ఈవిఎంలలోని ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తి చేస్తారు. ఈవిఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూంల వద్ద భారీ భద్రత ఏర్పాట్లు చేశారు. గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈవిఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల వద్ద స్థానిక పోలీసులు, ఆర్మడ్ రిజర్వ్, కేంద్ర బలగాలతో బందోబస్తును ఏర్పాటు చేశారు. ఎన్నికల కమిషన్ అనుమతి ఉన్న వారికే స్ట్రాంగ్ రూంలలోకి అనుమతి ఇస్తున్నారు. స్ట్రాంగ్ రూంల వద్ద 24 గంటల పాటు పటిష్ట భద్రతను ఏర్పాటు చేశారు. లెక్కింపు కేంద్రంలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్‌లు పరిశీలించారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబందనల మేరకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టేందుకు సర్వం సిద్దంగా ఉండలన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

రామగిరి-ప్రభాతవార్త



మండలంలోని కల్వచర్ల గ్రామానికి చెందిన ముత్యం శంకరమ్మ కుటుంబానికి శనివారం రామగిరి సేవా సమితి సభ్యులు 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసారు. నిరుపేద కుటుంబానికి చెందిన శంకరమ్మ బ్రెయిన్ లో రక్తం గడ్డ కట్టడంతో హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శంకరమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుకున్న రామగిరి సేవా సమితి సభ్యులు ఆర్థిక సహాయం అందజేసారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కమాన్‌పూర్ మాజీ జెడ్పీటీసీ సభ్యులు గంట వెంకట రమణారెడ్డి, సేవా సమితి సభ్యులు రాచకొండ శంకర్, అనవేని శ్రీనివాస్, కన్నూరి శ్రీనివాస్, కాట శంకర్, రాజెందర్, పడాల మొగిలి, మామిడి హరిష్, బానుక అంజి తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి టీఎన్జీవో యూనిట్ అధ్యక్షులు ముదాం రవి మృతికి సంతాపం తెలిపిన టిఎన్జీవో జిల్లా ఉద్యోగులు

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



గత రెండు రోజుల క్రితం మెట్‌పల్లి యూనిట్ అధ్యక్షులుగా పనిచేసిన ముదం రవి అనారోగ్య కారణంగా మృతి చెందిన సందర్భంగా జగిత్యాల టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు బోగ శశిధర్, జిల్లా కార్యదర్శి నాగేంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో జగిత్యాల టిఎన్జీవో భవన్‌లో ఉద్యోగులు ముదం రవి మృతికి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు బోగ శశిధర్, ట్రెసా జిల్లా అధ్యక్షులు యండి వకీల్ మాట్లాడుతూ టిఎన్జీవో సంఘంలో ముదాం రవి చేసిన సేవలు ఉద్యోగులందరితో వారి యొక్క సాన్నిహిత్యం గుర్తు చేసుకొని వారికి శ్రద్ధాంజలి ఘటించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో నాయకులు అమరేంధర్‌రెడ్డి, శ్రీనివాస్‌స్వామి, మధుకర్, పవన్, తిరుపతి, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చంద్రయ్య పాల్గొన్నారు.

## తెలంగాణ ఓపెన్ స్కూల్ అడ్మిషన్ల కొరకై స్పెషల్ డ్రైవ్ పొడిగింపు

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ చేయుటకు తెలంగాణ ప్రభుత్వం స్పెషల్ అడ్మిషన్ డ్రైవ్ చేపట్టింది. ఈ స్పెషల్ అడ్మిషన్ డ్రైవ్ డిసెంబర్ 11 వరకు పొదగించనైనది అని స్టేట్ తెలంగాణ ఓపెన్ స్కూల్ డైరెక్టర్ శ్రీహరి ఆదేశాల ప్రకారం, ఆసక్తిగల ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ చేయదలచిన వారు, చదువు మధ్యలో మానివేసిన వారు వివిధ రకాల వృత్తులతో ఉన్నవారు ఓపెన్ టెన్త్ చేయవచ్చునని ఉమ్మడి కరీంనగర్ జిల్లా కో ఆర్డినేటర్ నాగేశ్వరరావు, తపోవన్ హైస్కూల్ జగిత్యాల, ఏఐ కో ఆర్డినేటర్ అనుమల్ల శ్యామ్ ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు. వివరాలకు 9849266786ను వెంటనే సంప్రదించండి.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ గన్‌మెన్ సాజిద్ మామ మహమ్మద్ కాసిం అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి కుటుంబానికి ప్రగాడ సానూభూతి తెలిపిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్. అమీనాబాద్ వార్డు ముఖ్య నాయకులు యూత్ సభ్యులు తదితరులు ఉన్నారు. జగిత్యాల పట్టణంలోని 41వ వార్డుకు చెందిన అరవపెల్లి నాగయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి ప్రగాఢ సానూభూతి తెలిపిన ఎమ్మెల్యే సంజయ కుమార్. వెంట స్థానిక వార్డు ముఖ్య నాయకులు తదితరులు ఉన్నారు.



## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



మండలంలో ఐకెపి కొనుగోలు కేంద్రాలను వేగవంతం చేయడం జరుగుతుంది. మండలంలో శనివారం పొలాస, వెల్దుర్తి, నర్సింగాపూర్, అంతర్గాం, కల్లెడ, జాబితాపూర్, ధర్మారం, మోతె తదితర కేంద్రాలను సందర్శించడం జరిగింది. అంతర్గాం ఐకెపి కేంద్రాన్ని పూర్తిస్థాయిలో ముగించడం జరిగిందని మండలంలో ఇప్పటి వరకు రెండు కేంద్రాలు వంజరిపల్లి, అంతర్గాం పూర్తి చేయడం జరిగిందని, మిగితా కేంద్రాలు కూడా జిల్లా అధికారుల సహకారంతో త్వరితగతిన ముగించడానికి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, రైతుల సహాకారం, ఇతర శాఖల అధికారుల సహకారంతో కొనుగోళ్లు వేగవంతం చేయడం జరుగుతుంది. రూరల్ మండలంలో 17 కొనుగోళ్ల కేంద్రాల్లో 69555 క్వింటాళ్లు, అర్బన్ మండలాల్లో 5 కేంద్రాల ద్వారా 15570 క్వింటాళ్లు కొనుగోళ్లు చేయడం జరిగింది. ఎపియం వి. గంగాధర్, సిసిలు మరియ, రవీంధర్, మంగ, గంగారాం, విద్యాసాగర్, ఆయా కొనుగోలు కేంద్రాల విఓఏలు, నిర్వాహకులు, రైతులు తదితరులు ఉన్నారు.

## నేడు తేలనున్న అభ్యర్థుల భవిష్యత్తు

**- మంథని జెఎన్‌టియు కళాశాలలో ఓట్ల లెక్కింపు**

మంథని – ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికల్లో మంథని నియోజకవర్గలోని ఓట్లర్లు అభ్యర్థుల భవితవ్యాన్ని నేడు తేల్చనున్నారు. హోరా హోరీగా సాగిన ఎన్నికల ప్రచారం అనంతరం జరిగిన పోలింగ్‌లో మంథని నియోజకవర్గంలో 83,59 ఓట్లు పోల్ అయ్యాయి. 288 పోలింగ్‌బూతులకు సంబంధించిన ఈవిఎంలను అధికారులు గట్టి పోలీసుభద్రత నడుమ జెఎన్‌టియు కళాశాలకు తీసుకెళ్లి స్ట్రాంగ్ రూంలో భద్రపరిచారు. ఆదివారం ఉదయం 7 గంటల నుండి పోలింగ్ ప్రక్రియ ప్రారంభం కానున్నది. 14టేబుళ్లపైన కంట్రోల్ యూనిట్లు ఏర్పాటు చేశారు. ఎన్నికల ప్రక్రియ కోసం 48మంది సిబ్బందిని కేటాయించారు. 14 టేబుళ్లను ఏర్పాటుచేయగా ఒక్కో టేబుల్‌కు సూపర్‌వైజర్, అసిస్టెంట్ సూపర్‌వైజర్, మైక్రో అబ్జర్వర్లు, విదులు నిర్వహిచనున్నారు.

## దేవునిపల్లి లక్ష్మినర్సింహ స్వామి జాతరలో గాయత్రి ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల సేవలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి జిల్లాలోని స్థానిక గాయత్రి డిగ్రీ, పిజి కళాశాలకు చెందిన ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు శనివారం జరిగిన దేవునిపల్లి లక్ష్మినర్సింహ స్వామి జాతరలో సేవలు అందించారు. పోలీసు శాఖ వారికి సహాయకరంగా ఉంటూ భక్తులను అప్రమత్తం చేయడం, క్యూలైన్లు నిర్వహించడం, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, రక్షణ చర్యలతోపాటు పలు రకాల సేవలు అందించారు.



నరసింహ స్వామిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులు కూడా విద్యార్థుల సేవలు అభినందించారు. బసంతనగర్ ఎస్ఐ వెంకటేష్, కళా శాల అధినేత అల్లంకి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ జె. రవీందర్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి ఎం.ఎ. సమద్, అధ్యాపక బృందం విద్యార్థుల సేవలను అభినందించారు.

## నేటి ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు పూర్తి

**జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్**

**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ:**
నేడు జరిగే సాధారణ ఎన్నికల్లో లెక్కింపు కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ తెలిపారు. శనివారం తిప్పర్తి మండలం అనిశెట్టి దుప్పలపల్లిలో కౌంటింగ్ అబ్జర్వర్లు ప్రతీపాల్‌చౌహాన్ (యస్‌సియస్),ఆర్.మనుల్‌రాజ్ (ఎస్‌సిఎస్),జైనేంద్రసింగ్ (ఎస్‌సిఎస్)లు, ఎస్పీ అపూర్వరావుతో కలిసి కలెక్టర్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆరు నియోజకవర్గాలైన మునుగోడు, నల్లగొండ, దేవరకొండ, నకిరేకల్, మిర్యాలగూడ, నాగార్జునసాగర్‌లకు సంబంధించిన ఈవీఎంల స్ట్రాంగ్ రూములను చూపించి భద్రతాపరమైన ఏర్పాట్లను కల్పించినట్లు తెలిపారు. అంతేకాక సీసీ కెమెరాల ద్వారా ఎప్పటికప్పుడు స్ట్రాంగ్ రూములను 24గంటలు పర్యవేక్షిస్తున్నట్లు వివరించారు.పోటీలో నిలిచిన అభ్యర్థులు, వారి ఏజెంట్లు, వివిధ రాజకీయ పార్టీల ఏజెంట్లు ఫారం 18 ద్వారా దరఖాస్తు చేసుకుని ఐడీ కార్డులు ఉన్నవారిని మాత్రమే లోపలికి



అనుమతిస్తామన్నారు. 3వతేదీ ఉదయం ఏడు గంటలకు ఏజెంట్లు చేరుకొని వారికి కేటాయించిన స్థానంలో అందుబాటులో ఉండాలన్నారు. మీడియాసెంటర్ ద్వారా ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందిస్తామని కౌంటింగ్ అబ్జర్వర్లకు వివరించారు. పోలీసుల ద్వారా భారీ కేట్లు ఏర్పాటుచేయించి బందోబస్తు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.ఈకార్యక్రమంలో రిటర్నింగ్ అధికారులు హేమంత్ కేశవ్‌పాటిల్, జే.శ్రీనివాస్,రవి,చెన్నయ్య, శ్రీరాములు, దామోదర్ పాల్గొన్నారు.

## జిల్లాలో 85.99 శాతం పోలింగ్

**95.83 శాతం దివ్యాంగులు పోలింగ్**

**కలెక్టర్, ఎన్నికల అధికారి ఎస్. వెంకట్‌రావు**




**సూర్యాపేట, డిసెంబర్ 2, ప్రభాతవార్త:**
జిల్లాలో శాసనసభా ఎన్నికల పోలింగ్‌కు ప్రజలు పూర్తిగా సహకరించాలని పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్‌రావు తెలిపారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఎస్పీ రాహెల్‌హెగ్డే అదనపు కలెక్టర్ సీహెచ్ ప్రియాంక లతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. జిల్లాలో నాలుగు నియోజకవర్గాల వారిగా హుజూర్‌నగర్ 214012 మంది, కోదాడ 206676 మంది, సూర్యాపేట 203624 మంది అలాగే 223496 మంది మొత్తం 847808 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. 3న జిల్లా అంతట మద్యం దుకాణాలు పూర్తి బంద్ ఉంటాయని ఎక్సైజ్ శాఖ నిరంతరం పర్యవేక్షణ చేస్తుందని అలాగే 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. జిల్లాలో మోడల్ కోడ్ 5 వరకు అమలులో ఉంటుందని ఉల్లంఘనలు జరిగితే కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో పట్టుకున్న 6 కేసులకు సంబంధించిన నగదు రూ. 12 లక్షల 97 వేల రూపాయలు సదరు బాదితులు ఆధారాలు తెస్తే సత్వరమే అందిస్తామని తెలిపారు. కౌంటింగ్ రోజున ర్యాలీలు నిర్వహణ చేపట్టారాదని ఈ సందర్భంగా తెలిపారు.

# నేడే అభ్యర్థుల భవితవ్యం తేలేది

**అభ్యర్థులలో, క్యాడర్‌లో తీవ్ర ఉత్కంఠ**

**ఎవరికి వారే గెలుస్తామని ధీమా..!**

**ఆలేరు, భువనగిరి ఓట్ల కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు**

**భువనగిరి ప్రభాతవార్త:**
తెలంగాణ శాసనసభ ఎన్నికల రణరంగంలో ఆలేరు, భువనగిరి నియోజెకవర్గాలలో వివిధ పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థుల మధ్య తీవ్ర ఉత్కంఠంగా ఎన్నికలు జరిగాయి. ఈవిఎంలలో నిక్షిప్తమైన ఓటర్ తీర్పు నేడు వెల్లడై అభ్యర్థుల భవితవ్యం తేలనున్నది. ఈ నేపథ్యంలో అభ్యర్థులలో పార్టీల క్యాడర్‌లో తీవ్ర ఉత్కంఠ నెలకొన్నది. ఎవరికి వారే గెలుస్తామని ధీమాను పైకి వ్యక్తం చేస్తున్న లోలోపల మాత్రం ప్రజల నాడి అర్థం కాక ఓటమి భయంతో ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత, ఎమ్మెల్యేలపై, ద్వితీయ శ్రేణి నాయకత్వంపై వచ్చిన అవినీతి ఆరోపణల కారణంగా ఓటరు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపినట్లుగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. భువనగిరి, ఆలేరు నియోజకవర్గాల ఓట్ల లెక్కింపునకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు జండగే ఆధ్వర్యంఓల స్థానిక అరోరా ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్‌లను లెక్చిండంతో ప్రారంభమై ఈవీఎంలలో నిక్షిప్తమైన ఓట్లను లెక్చించనున్నారు. భువనగిరి నియోజకవర్గంలో 19 మంది అభ్యర్థులు బరిలో ఉండగా, 257 పోలింగ్ కేంద్రాలలో మొత్తం ఓటర్లు 2,16,941 ఉండగా, 1,95,060 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా, 89.91శాతం పోలింగ్ నమోదయింది. ఆలేరు నియోజవకర్గంలో 309 పోలింగ్ కేంద్రాల్లో 2,33,266 ఓట్లు ఉండగా 2,11,744 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. 90.77 శాతం పోలింగ్ నమోదయింది. ఆలేరు ఓట్ల లెక్కింపుకు 16 టేబుల్లను ఏర్పాటు చేస్తున్నారు. 24 రౌండ్‌లలో ఒక్కొక్క రౌండ్‌కు 14 బూతులు లెక్చించనున్నారు. మొదటగా బొమ్మలరామారం మండలం, చివరగా ఆత్మకూరు(ఎం) మండలం ఫలితాలు విడుదల కానున్నాయి. కౌంటింగ్ కోసం ప్రతి పార్టీ నుండి అభ్యర్థితో పాటు ఏజెంట్లు 16 మందిని నియమించుకునేలా అధికారులు అనుమతి ఇచ్చారు. భువనగిరి నియోజకవర్గంలో 25 పోలింగ్ కేంద్రాలు ఉండగా 18 రౌండ్‌లలో ఓట్లను లెక్కించనున్నారు. మొదటగా భువనగిరి పట్టణం చివరిగా వలిగొండ మండలం ఓట్లను లెక్చించనున్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద సిఆర్పిఎఫ్ బలగాలను పోలీసులను మూడు అంచలగా బందోబస్తు ఏఆర్పాటు చేసి 144 సెక్షన్ అమలు చేశారు. డిజె సౌండ్స్‌తో పాటు బాణా సంచాలను, టపాసులను నిషేధించారు. ఓట్ల లెక్కింపు జరిగే అరూరా ఇంజనీరింగ్ కళాశాలకు 500 గజాల దూరంలో పోలీసులు ఆంక్షలు విధించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డిసిపి రాజేష్ చంద్ర ఆధ్వర్యంలో ఏసీపీలు, సిఐలు, సిఆర్పిఎఫ్, పోలీస్ సిబ్బంది బందోబస్తును ఏర్పాటు చేశారు.





## తెలంగాణ ఇచ్చిన తల్లి రుణం తీర్చుకోనికి సిద్దమయ్యారు



**ఆలేరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తల్లి శ్రీమతి సోనియాగాంధీ రుణం తీర్చుకోవడానికి తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడానికి సిద్ధమయ్యారని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి అన్నారు. శనివారం రోజున ఆలేరు పట్టణ కేంద్రంలో కొల్లూరు గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత తొమ్మిది రాజ్యంతోనే సబండ వర్గాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. బసర ప్రభుత్వం సంక్షేమ పథకాలు పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరత పడుతున్నారని అన్నారు. ఆలేరు నియోజకవర్గంలో బారీ మెజారిటితో గెలుపొందుతారని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వరరాజు, మండల పార్కింగ్ ప్రెసిడెంట్ సిరిగిరి విద్య సాగర్, దడిగ్ అనిల్ కొల్లూరు గ్రామశాఖ అద్యక్షులు జనగాం శ్రీపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పిల్లలమర్రి శంకరయ్య, లింగం, మహిళా మండల అద్యక్షులుగా దీప పాల్గొన్నారు.

## పాఠశాల తరగతి గదే ఒక ప్రయోగశాల కావాలి

**విద్యార్థులు సరికొత్త ఆవిష్కరణలతో సాంకేతికతను అందిపుచ్చుకోవాలి**

**సాయి గాయత్రి విద్యాలయ నందు సైన్స్ ప్రేయర్‌ను ప్రారంభించిన ఎస్ఐ**



**మునగాల ప్రభాతవార్త:**
నేటి సమాజం అన్ని రంగాలలో అభివృద్ధికి శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరమని, అందుకోసం పాఠశాల తరగతి గదే ఒక ప్రయోగశాల కావాలని ఎస్ఐ లోకేష్ యాదవ్ అన్నారు. శనివారం మండల కేంద్రంఓలని స్థానిక సాయి గాయత్రి విద్యాలయానందు పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సైన్స్ ప్రేయర్‌ను వారు ప్రారంభించి విద్యార్థులు ప్రదర్శించిన నూతన ప్రయోగాలను సాంకేతిక పరిజ్ఞానాన్ని వారు ప్రత్యేకంగా పరిశీలించారు. అనంతరం నిర్వహించిన సభలో వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి నూతన ఆవిష్కరణలతో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని, శాస్త్ర సాంకేతిక విద్య, శాస్త్రీయ విద్య ద్వారా విద్యార్థులకు సరికొత్త విషయాలపై అవగాహన పెరుగు తుందని, తద్వారా నూతన పద్ధతుల్లో ఎన్నో వైవిధ్యమైన వస్తువుల తయారీకి మార్గం ఏర్పడుతుందని, కావున విద్యార్థులు ఆ దిశగా నిత్య అధ్యయన శీలిగా తయారు కావాలని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు సమాజ హితం కోసం సరికొత్త నూతన ఆవిష్కరనలు చేస్తూ ముందకు సాగాలని, విద్యార్థిని విద్యార్థులు ప్రయోగాలు నిర్వహిస్తున్నప్పుడు మొదటగా అప జయాలు చవి చూడాల్సిన పరిస్థితి వస్తుందని, వాటికి విద్యార్థులు నిరాశ నిస్పృహలకు లోను కాకుండా తిరిగి మరల తమ ప్రయోగాలని కొనసాగించాలని, అప్పుడు విజయం వారిని వరిస్తుందని వారు తెలిపారు. ప్రాథమిక పాఠశాల స్థాయిలోని ఇంతటి స్థాయిలో సైన్ ప్రేయర్‌ను నిర్వహించిన సాయి గాయత్రి విద్యా లయ యాజమాన్యాన్ని, విద్యార్థిని విద్యార్థుల్ని వారు ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. సైన్స్ ఫెయిర్ సందర్ భంగా పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సరికొత్త ఆవిష్కరణలను స్థానిక ఎంఈఓ సలీం షరీఫ్, విశ్రాంత ప్రధానో పాధ్యాయులు దేవరం వెంకటరెడ్డి, మండల కేంద్రంలోని జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల, కస్తూర్బా గాంధీ పాఠశాల, మోడల్ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా పరిశీలించి తిలకించారు. అదేవిధంగా పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేకంగా పరిశీలించి, విద్యార్థులను, చిన్నారులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సాయి గాయత్రి విద్యాలయ ప్రిన్సిపాల్ అర్వపల్లి శంకర్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు విద్యార్థుల ఎంపిక

**మఠంపల్లి డిసెంబర్ 2 ప్రభాతవార్త**





మండలం లోని అల్లీపురం గ్రామానికి చెందిన పలువురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాద్యాయులు చి ం ం జీ వి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ శనివారం ఉమ్మడి నల్లగొండ జిల్లాస్థాయి ఖోఖో పోటీలు సూర్యాపేటలో జరిగాయి. అల్లీపురం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి ఈ.బ్రహ్మం,8వ తరగతి విద్యార్థిని బి.కావ్య ద్వితీయస్థానం సాధించి రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికయ్యారు.ఈనెల 26నుండి 28 వరకు కుమ్రరంభీం ఆసిఫాబాద్ జిల్లాలో రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొననున్నట్లు వారు తెలిపారు. రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు విద్యార్థులు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు